నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
16 ఏప్రిల్ 2025
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# రైల్వేలో 9970 ఖాళీలు



**కేవలం పదోతరగతి, ఐటీఐ/డిప్లొమా లేదా ఇంజినీరింగ్ పూర్తయ్యిందా? రైల్వేలో కొలువు కోసం చూస్తున్నారా? మంచి జీతభత్యాలు, భద్రమైన కొలువు కోసం ఎదురుచూస్తున్నారా? అయితే ఈ ప్రకటన మీ కోసమే.. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే రీజియన్లలో అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ) పోస్టుల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ వివరాలు సంక్షిప్తంగా..**

| | |
|---|---|
| మొత్తం ఖాళీలు: | 9970 |
| పోస్టులు: | అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ) |
| పేస్కేల్: | లెవల్-2 ప్రకారం ప్రారంభ వేతనం రూ.19,900 |

## ఆర్ఆర్‌బీ రీజియన్ల వారీగా ఖాళీలు

| | | | |
|---|---|---|---|
| సికింద్రాబాద్ | 1500 | కోల్‌కతా | 720 |
| అహ్మదాబాద్ | 497 | మాల్దా | 434 |
| అజ్మీర్ | 820 | ముంబై | 740 |
| భోపాల్ | 664 | ముజఫర్‌పూర్ | 89 |
| భువనేశ్వర్ | 928 | పట్నా | 33 |
| బిలాస్‌పూర్ | 568 | ప్రయాగ్‌రాజ్ | 588 |
| చండీగఢ్ | 433 | రాంచీ | 1213 |
| చెన్నై | 362 | సిలిగురి | 95 |
| గువాహటి | 30 | తిరువనంతపురం | 148 |
| జమ్మూ & శ్రీనగర్ | 8 | గోరఖ్‌పూర్ | 100 |

## అర్హతలు

- పదోతరగతి లేదా మెట్రిక్యులేషన్‌తో పాటు సంబంధిత ట్రేడులో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి లేదా మెకానికల్/ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రానిక్స్/ ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌లో మూడేండ్ల డిప్లొమా పూర్తి చేసి ఉండాలి.

**నోట్:** పైన పేర్కొన్న బ్రాంచీల్లో ఇంజినీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**వయస్సు:** 2025, జూలై 1 నాటికి 18-30 ఏండ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

## ఎంపిక విధానం

- 21 ఆర్ఆర్‌బీల్లో ఏదో ఒక ఆర్ఆర్‌బీకి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
- మొదటి స్టేజీ సీబీటీ-1
- రెండో స్టేజీ సీబీటీ-2
- కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సీబీఏటీ)
- డాక్యుమెంట్ వెరిఫికేషన్
- మెడికల్ ఎగ్జామినేషన్

## సీబీటీ-1

- ఇది కేవలం స్క్రీనింగ్ ఎగ్జామ్ మాత్రమే. సీబీటీ-2కు అభ్యర్థులను దీని ద్వారా ఎంపిక చేస్తారు
- సీబీటీ-1 స్కోర్/మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు.
- మొత్తం ప్రశ్నలు- 75, మార్కులు- 75. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 1/3 మార్కు కోత విధిస్తారు.
- పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు.



## సీబీటీ-2

- సీబీటీ-1లో వచ్చిన స్కోర్‌ను నార్మలైజేషన్ చేసి కమ్యూనిటీ వైజ్‌గా సీబీటీ-2కు అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- ఖాళీల సంఖ్యను బట్టి 1:15 నిష్పత్తిలో సీబీటీ-2కు ఎంపిక చేస్తారు.
- దీనిలో రెండు పార్టులు ఉంటాయి. పార్ట్-ఎ, బి ఉంటాయి.
- పరీక్ష కాలవ్యవధి రెండున్నర గంటలు.
- మొత్తం ప్రశ్నలు 175.
- పార్ట్ ఎలో 100 ప్రశ్నలు ఇస్తారు. దీనికి కేటాయించిన సమయం 90 నిమిషాలు.
- పార్ట్ బిలో 75 ప్రశ్నలు ఇస్తారు. దీనికి కేటాయించిన సమయం 60 నిమిషాలు.
- పార్ట్ బి కేవలం క్వాలిఫయింగ్ నేచర్ పరీక్ష మాత్రమే. సంబంధిత ట్రేడుల నుంచి ప్రశ్నలు ఇస్తారు.

పార్ట్ ఎలో మ్యాథ్స్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, బేసిక్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.

## కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సీబీఏటీ)

- సీబీటీ-2 స్కోర్‌తో పోస్టుల సంఖ్యకు 1:8 నిష్పత్తిలో అభ్యర్థులను సీబీఏటీకి ఎంపిక చేస్తారు.
- దీనిలో విజన్ సర్టిఫికెట్ సమర్పించాలి. దీంతోపాటు బ్యాటరీ టెస్ట్/సెక్షన్ ఆఫ్ సీబీఏటీ వేర్వేరుగా అర్హత సాధించాలి.

**నోట్:** సీబీఏటీ పరీక్షకు 70 శాతం, సీబీటీ-2కు 30 శాతం వెయిటేజీ ఇచ్చి డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు పిలుస్తారు.

### ముఖ్యతేదీలు

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: మే 11
దరఖాస్తులో సవరణలకు: మే 14-23 మధ్య చేసుకోవాలి
వెబ్‌సైట్: https://indianrailways.gov.in

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ